telugubooks

# బహుమతి

పూర్వం రాముడు అనే యువకుడు లోహంతో గంటలని చేసి వాటిని అమ్ముకొని జీవిస్తూ ఉండేవాడు.

ఓ రోజు అతను ఒక గంటని తయారు చేసి పక్క గ్రామంలో ఉన్న పాఠశాలలో ఇవ్వడానికి బయలు దేరాడు. ఆ గ్రామానికి పోవాలంటె ఓ చిన్న పాటి అడవి గుండా పోవాలి.

అతను అడవి గుండా వెళ్తున్నపుడు ఓ సింహం అతని మీద పడి చంపేసింది. గంట మాత్రం అక్కడే ఉండి పోయింది.

కొంత సేపయిన తర్వత కొన్ని కోతులు అటుగావచ్చాయి. గంట వాటికి వింతగా అనిపించింది. దాన్ని మోగిస్తే వచ్చే శబ్దానికి అవి ఆనందంగా గంతులు వేశాయి.

ఓ ముసలి కోతి మిగతా కోతుల సాయంతో ఆ గంటని ఒక చెట్టుకి వేళ్ళాడ దీసింది. కోతులు వాటికి ఇష్టమయినప్పుడు గంటని మ్రోగించి ఆనందించ సాగాయి.



కోతులకి చెలగాటం మనుషులకి ప్రాణసంకటంగా తయారు అయింది పరిస్థితి. అర్థరాత్రి పూట అడవిలోనించి గంటల మోత వినిపిస్తుండడంతో పక్క నున్న గ్రామస్తులు భయంతో కంపించి పోసాగారు. బహుశ అది ఏ దెయ్యం పనో అని అనుకోసాగారు.

ఆ అడవిలోకి తమ ఆవుల్ని గేదెల్ని మేపడానికి పంపడం కూడా మానుకున్నారు. మనుషుల సంగతయితే సరేసరి... అటువైపు చూడడం కూడా మానుకున్నారు. కొంత మంది అయితే ఊళ్ళోకి కూడా ఆ దెయ్యాలు వస్తాయోమో అనే భయంతో ఆ ఊరే ఖాళీ చేసి వెళ్ళిపోయారు.

గ్రామం గ్రామ మంతా దెయ్యం భయంతో వణికిపోసాగింది. ఆ దెయ్యం బెడద ఎలా వదలించుకోవాలో ఎవ్వరికి అర్థంకాలేదు.

దెయ్యాన్ని వెళ్ళగొట్టిన వారికి బహుమతి ఇస్తామంటూ ప్రకటిం చారు గ్రామపెద్దలు.

ఆ ఊళ్ళోనే ఉంటున్న ఓ ముసలమ్మకి ఈ దెయ్యం గొడవంతా ఎవరో వెనక ఉండి చేయిస్తున్న నాటకమని అనుమానం! అందుకని ఆమె దెయ్యం సంగతి కనుక్కోవడానికి ముందుకు వచ్చింది.

ఆ పని చెయ్యగలదని ఆమెని గ్రామపెద్దలు నమ్మక పోయినా 'చూద్దాం" అనుకున్నారు.

ముసలమ్మ మర్నాడు గంటలు వినిపించే దిక్కుకి అడవివైపు బయలు దేరింది.

ఆమె అనుమానం నిజమయింది. ఒక చోట చెట్టు మీదఎక్కి గంటని మోగిస్తున్న కోతిని చూసింది.

వెంటనే ఆమె తన చేతిలో ఉన్న బఠాణీలను దూరంగా విసిరేసింది. వాటిని ఏరుకుని తింటానికి కోతులన్నీ అటు పరుగెత్తాయి.

ముసలమ్మ చెట్టును ఎక్కి ఆ గంటని ఊడదీసింది. పక్కనే ఉన్న సరస్సులో దాన్ని పడేసింది.

ఆ గంట నీళ్ళలో పూర్తిగా మునిగి పోయే వరకు ఆమె అక్కడ ఉండి అప్పుడు ఊళ్ళోకి తిరిగొచ్చింది.

"దెయ్యాన్ని దూరంగా పారిపోయేటట్లు వెళ్ళగొట్టినాను" అని ఊళ్ళో వాళ్ళకు చెప్పింది.

ముసలమ్మ అడవిలోకి వెళ్ళివచ్చిన తరువాత మళ్ళీ గంటలు వినిపించక పోవడంతో అందరూ ఆమె మాటలని నమ్మేశారు. ఆమెకి ఎన్నెన్నో బహుమతులను ఇచ్చారు. వాటితో తన చివరి జీవితాన్ని ఎంతో ఆనందంగా గడిపింది.

భయపడకుండా ముందుకి అడుగువేస్తేనే ఏ పనినైనా చేయగలం!

Stories for kids- Hudnreds of telugu books.. Just a click away- www.telugubooks.tk
Listen telugu audio books online.
Free telugu books. Telugu Pdf books online…